## కల్యాణం.. కమనీయం



జూలపల్లి : కుమ్మరికుంటలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువస్తున్న భక్తులు

జూలపల్లి, మే 22 : కుమ్మరికుంటలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి తిరు కల్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తులకు సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు. మహిళలు ఒడి బియ్యం పోసి కానుకలు సమర్పించారు. గురువారం ఉదయం రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఆలయ కమిటీ చైర్మన్ కామ రాజు, మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, నాయకులు ఆవుల గోపాల్, దిడ్డి శంకరయ్య, ఆవుల అనిల్, కొత్త మల్లయ్య, దిడ్డి శ్రీనివాస్, సాదుల రాజయ్య, సాగంటి శాంతం, శేఖర్‌రావు, కొత్త మల్లయ్య, ఠాకూర్ శివ, ఆలయ అర్చకులు బండవరం రామాంజం, బండవరం ఎంబేర్ మనార్ స్వామి పాల్గొన్నారు.

**పత్తిపాకలో..**

ధర్మారం,మే 22: పత్తిపాక శివారులోని గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు,స్వామి వారి దీక్షాపరులు తరలి వచ్చారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కల్యాణోత్సవాన్ని తిలకించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్ రెడ్డి, విండో డైరెక్టర్ బద్దం రవీందర్ రెడ్డి, నాయకులు కొడారి హన్మయ్యా, ఏదుల్ల అంజయ్యా, బద్దం నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

**శ్రీలక్ష్మీనృసింహస్వామికి లక్ష పుష్పార్చన**

పెద్దపల్లిరూరల్, మే 22: దేవునిపల్లిలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి జయంతి సందర్భంగా బుధవారం స్వామి వారికి లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో అందు గుల పల్లి, దేవునిపల్లి గ్రామాల ప్రజాప్రతి నిధు లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చా రు. ఆలయ ప్రధాన పూజారి కొండ పాక శ్రీకాంతాచార్యులు, కొండపాక నర సింహ చరణ్ కుమారాచార్యులు పాల్గొన్నారు.

## రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్

- గ్యాస్‌పైపులైన్ నిర్మాణ పనులతో ఆటంకం



పైపులైను మరమ్మతు పనులను పరిశీలిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్

కోల్‌సిటీ, మే 22: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లకు రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా బంద్ కానుంది. గ్యాస్ పైపులైను నిర్మాణం పనులతో ఈ ఆటంకం ఏర్పడింది. గోదావరిఖని మార్కండేకాలనీ శివాలయం రోడ్డులో గ్యాస్ పైపులైను నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో మంచినీటి సరఫరా పైపులైన్లకు నష్టం వాటిల్లింది. దీంతో అశోక్ నగర్ ట్యాంకు పరిధిలోని గాంధీనగర్, అశోక్ నగర్, మార్కండేయ కాలనీ, గాంధీనగర్, హనుమాన్‌నగర్, లెనిన్ నగర్, అంబేద్కర్ నగర్, మల్లికార్జున్ నగర్, సీతానగర్, రాంనగర్, సంజయ్ నగర్, జ్యోతినగర్, ఫైవింక్లయిన్ ఏరియా తదితర ప్రాంతాలకు బుధ, గురువారాలు రెండు రోజుల పాటు మంచినీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం పైపులైను మరమ్మతు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సీఎస్పీ ట్యాంకు పరిధిలోని విద్యానగర్, సూర్యనగర్, బాపూజీ నగర్, జీఎం కాలనీ, గంగానగర్, జనగాం తదితర ప్రాంతాలకు సైతం మంచినీటి సరఫరా నిలిచిపోనుంది. యుద్ధ ప్రాతిపదికన పైపులైను పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి యథావిధిగా నీటి సరఫరా జరుగుతుందని, అప్పటిదాకా నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## ఉద్యోగుల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న సింగరేణి డైరెక్టర్

రామగిరి, మే 22: సింగరేణి ఉద్యోగుల పర్సనల్ ఫైల్ డిజిటలైజేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆ సంస్థ డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. బుధవారం జీఎం కార్యాలయంలో పర్సనల్, ఎస్టేట్, వివిధ గనులు, విభాగాలు, సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల పర్సనల్ ఫైల్, ఫొటోల డిజిటలైజేషన్, క్వార్టర్లు, గైర్హాజరు, కోర్టు కేసులు, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఎస్‌వోటు జీఎంలు రఘుపతి, సత్యనారాయణ, పీవో నాగేశ్వరరావు, సర్వే అధికారి జనార్దన్ రెడ్డి, ఎస్టేట్ అధికారి ఐలయ్య, డీజీఎం సుధాకర్, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, రాజేశ్వరి,సునీల్,ప్రసాద్,హరీశ్, మదన్ హుస్సేన్, వివిధ గనుల అధికారులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ వెల్తురు అశోక్, S/o. చంద్రయ్య, వయస్సు 52 సం.లు, Occ: బిజినెస్/ఉద్యోగి, H.No. 4-28, గ్రా।। వెన్నంపల్లి, మం।। కాల్వశ్రీరాంపూర్, జిల్లా Peddapally (Assessment No. 407), గల ఖాళీ స్థలం 218.92 చదరపు అడుగులు లో కల ఈ హద్దులు.

తూర్పు : వి. సుదర్శనం గారి ఇల్లు
పడమర : దానం ఇచ్చిన వారి ఇల్లు నెం. 4-28
ఉత్తరం : వి. ఈశ్వరమ్మ గారి ఇల్లు
దక్షిణం : 40 ఫీట్ల వెడల్పు రోడు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

WANTED

★ ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు గైనిక్, అనుభవం గల నర్సులు (GNM/B.Sc Nursing) కావలెను. స్వయంగా సంప్రదించండి: పుల్లెల హాస్పిటల్, KNR.
NTK-317429

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## తూకం వేసిన ధాన్యం వెంటనే తరలించాలి

ధర్మారం,మే22: కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్‌మిల్లులకు తరలించాలని అదనపు జిల్లా కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ నిర్వాహకులను ఆదేశించారు. ఈనెల 19న వర్షానికి తడిసిన నేపథ్యంలో ఈ నెల 2న 'నమస్తే తెలంగాణ'లో 'ధాన్యం రైతు అరిగోస' శీర్షికన రైతులు పడుతున్న ఇబ్బందులు, నంది మేడారంలో పేరుకు పోయిన ధాన్యంపై వార్త ప్రచురితమైంది. స్పందించిన అదనపు కలెక్టర్ బుధవారం నంది మేడారంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు తనిఖీ చేశారు. ఇక్కడ ఆయన వెంట సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్ అంబటి రజిత, విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, విండో సీఈవో రాసూరి మల్లేశం ఉన్నారు.

### ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

రామగిరి, మే 22: నిర్దేశిత లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఓసీపీ–2, ఏఎల్‌పీ గనులను బుధవారం ఆయన వేర్వేరుగా సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓసీపీ–2 నుంచి 3వ సీమ్ ఏఎల్‌పీ నడిచే పనులను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, ఇంజినీర్ ఎలీషా, సీతారామం, ఎస్‌వోటు జీఎం రఘుపతి, సత్యనారాయణ, అధికారులు నాగేశ్వరరావు, రాజేందర్, వెంకటరమణ, రఘురాం, నాగరాజు ఉన్నారు.

### మద్యం దుకాణాల తనిఖీ

కమాన్‌పూర్, మే 22: మండలంలోని గుండారం క్రాస్ రోడ్డు వద్ద మద్యం దుకాణంతోపాటు మండల కేంద్రంలోని మరో మద్యం దుకాణంలో పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మద్యం షాపులకు అనుమతులతోపాటు పర్మిట్ రూములకు అనుమతులు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. తనిఖీల్లో ఎస్సై చంద్రశేఖర్, ఆబ్కారి ఎస్సై సాయికుమార్ ఉన్నారు.

### భాగ్యరెడ్డి జయంతి

కోల్‌సిటీ, మే 22: ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాదరి భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలను గోదావరిఖనిలో బుధవారం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది ఎం వరలక్ష్మి మాట్లాడారు. సింగరేణి కన్వీనర్ మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, మంతన లింగయ్య, కోండ్ర వెంకటేశ్, బొందయ్య, పెరిక రవి, కాజీపేట పోచం, గద్దల నవీన్ తదితరులున్నారు.

### గుంతలోపడి ఒకరి మృతి

ఫర్టిలైజర్‌సిటీ, మే 22:గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖాన ఆవరణలో భవన నిర్మాణానికి తీసిన గుంతలో పడి మంగళవారం రాత్రి పట్టణంలోని విఠల్‌నగర్‌కు చెందిన రావుల విజయ్ (47) మృతి చెందాడు. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్‌ఐ సౌజన్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయ్ మద్యం మత్తులో వచ్చి బిల్డింగ్ కోసం తీసిన గోతిలో పడిపోయాడు. తలకు సిమెంట్ సర్ఫేస్ తగిలి చనిపోయాడు. బుధవారం సైట్ ఇంజినీర్ పనిస్థలాని వెళ్లగా విజయ్ గోతిలోపడి మృతిచెంది కనిపించాడు. తల్లి జయశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించుకోవాలి



రైతులకు విత్తన బస్తాలు అందిస్తున్న బలరాంరెడ్డి

ధర్మారం,మే22: మండలంలోని రైతులు పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించుకోవాలని నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి కోరారు. సబ్సిడీపై జీలుగ, జనుము పచ్చిరొట్ట విత్తనాలు నంది మేడారం సింగిల్ విండోకు వచ్చాయి. బుధవారం మండల కేంద్రంలోని గోదాంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లతో సంప్రదించి పొందవచ్చని బలరాం రెడ్డి తెలిపారు. ఇక్కడ విండో డైరెక్టర్లు దీటి శ్రీనివాస్, విండో సీఈవో రాసూరి మల్లేశం రైతులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లేకుండానే మట్టి తరలింపు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ

కమాన్‌పూర్, మే 22: మండలంలోని జూలపల్లి పెద్ద చెరువులో అధికారుల పర్యవేక్షణ లేకుండానే మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం వారు మాట్లాడారు. మట్టి పూడికతీత పనుల నిర్వహణ ప్రక్రియలో నిబంధనలు పాటించాల్సి ఉండగా, వాటిని ఎంత మాత్రం పాటించడంలేదని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో నిత్యం వేలాది లారీల్లో ఇసుక, మట్టి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కమాన్‌పూర్ బీఆర్ఎస్ మండల నాయకులు తాటికొండ శంకర్, గుర్రం లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, బొమ్మగాని అనిల్ గౌడ్, తోట రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### మద్యం షాపులో దొంగతనం

- రూ.1.70లక్షలుచోరీ
- చోరీ ఘటన పై ఏసీపీ విచారణ



చోరీ వివరాలు తెలుసుకుంటున్న ఏసీపీ కృష్ణ

ఓదెల, మే 22: మండల కేంద్రంలోని మల్లికార్జున వైన్స్ షాపులో దొంగతనం జరిగింది. రూ.1.70 లక్షలు దొంగలు ఎత్తుకెళ్లారని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి మద్యం షాపు వెనక తలుపు నుంచి చొరబడినట్లు సీసీ టీవీ ఫుటేజీల్లో రికార్డు అయింది. వైన్స్ షాపులో మంగళవారం మద్యం అమ్మిన డబ్బులు ఉన్నట్లు తెలిపారు. దాదాపు రూ. 1.70 నగదును సదరు దుండగుడు బ్యాగ్‌లో పెట్టుకొని వెళ్లినట్లు రికార్డులు ఉన్నాయి. ఈ విషయం తెలియడంతో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పొత్కపల్లి ఎస్‌ఐ అశోక్‌రెడ్డి వైన్స్ షాపులో చోరీ జరిగిన తీరును పరిశీలించి నిర్వాహకులతో వివరాలు అడిగి తెల్సుకున్నారు. నిందితుడిని త్వరలో పట్టుకుంటామని ఏసీపీ తెలిపారు.

### బందెల ఐలయ్య హఠాన్మరణం

- అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు



ఐలయ్య(ఫైల్)

కోల్‌సిటీ, మే 22: గోదావరిఖని పరశురాం నగర్‌కు చెందిన బందెల ఐలయ్య బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఐలయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి చనిపోయాడు. ఈ విషయం తెలుసుకొని గోదావరిఖనిలో దిగ్భ్రాంతి వ్యక్తమైంది. ఇదిలా ఉండగా, కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ఐలయ్య అవయవాలను దానం చేశారు. అవయవదానం చేయడంపై అక్కడి ఆస్పత్రి వర్గాలు గౌరవ వందనం చేశాయి.

### సమావేశం

అంతర్గాం, మే 22: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. శానిటేషన్, తాగునీటి సరఫరాపై సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ఉపాధిహామీ, హరితహారం పనుల పురోగతి, ట్యాంకర్ల ద్వారా మొక్కలకు నీటి సరఫరాపై చర్చించారు. అవెన్యూ కమ్యూనిటీ, బయోఫెన్సింగ్ వివరాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డుల నిర్వహణపై చర్చించారు. పెద్దంపేట–రైల్వేగేట్ మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధూకర్ కోరారు.

### క్రీడాశిక్షణ శిబిరం సందర్శన

ఓదెల, మే 22: కనగర్తిలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని డీవైఎస్‌వో సురేశ్ బుధవారం సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రమేశ్, కొలనూర్ పీఈటీ ప్రణయ్ పాల్గొన్నారు.



గుండారం రిజర్వాయర్‌లో

### ఏడు కిలోల చేప

కమాన్‌పూర్, మే 22: మండలంలోని గుండారం రిజర్వాయర్‌లో బుధవారం మత్స్యకారులకు 7 కిలోల చేప చిక్కింది. రిజర్వాయర్‌లో సుమారు 5 కిలోల నుంచి 7 కిలోల బరువు గల చేపలు చిక్కడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఏటా వేసవిలో రిజర్వాయర్‌లో మత్స్యకారులు చేపలు పడుతుంటారు.

### గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై హర్షం

పెద్దపల్లి టౌన్, మే 22: మానేరు నది పరీవాహక ప్రాంతంలోని సహజవనరులను దోచుకున్నవారికి గ్రీన్ ట్రిబ్యునల్ రూ. 50 కోట్ల జరిమాన విధించడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం భూంనగర్‌లో ఆయన మాట్లాడారు. తమ పోరాటానికి మద్దతుగా నిలిచిన రైతులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ జిల్లా నాయకులు శిరాలపు పర్వాతాలు, కట్కూరి సత్యనారాయణరెడ్డి, ఈర్ల శంకర్, అమరగాని శ్రీనివాస్, కందుల రాజేందర్ ఉన్నారు.

### విధుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు

పెద్దపల్లి రూరల్, మే 22: పారిశుధ్యం, ఇంటి పన్నుల వసూళ్లలో అధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత స్పష్టం చేశారు. మండలంలోని ముత్తారం, ధర్మాబాద్, గుర్రాంపల్లి గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఆయా జీపీల్లోని రికార్డులను పరిశీలించారు. పన్నుల వసూళ్ల విషయంలో నిర్లిప్తతను వీడాలని సూచించారు. నర్సరీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మొక్కలు ఎండిపోకుండా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, సతీశ్ ఉన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

కమాన్‌పూర్, మే 22: మండలంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు ట్రాన్స్ కో ఏఈ రాజేంద్రకుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. వస్తుందని, గ్రామాల్లో విద్యుత్ లూప్ వైర్లతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఏఈ తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మీమల్లు, తాటికొండ శంకర్, నీలం శ్రీనివాస్, బొమ్మగాని అనిల్ గౌడ్, తోట రాజ్‌కుమార్ ఉన్నారు.

### నత్తనడకన నీటిశుద్ధి ఫిల్టర్‌బెడ్ పనులు

గోదావరిఖని, మే 22: గోదావరిఖనిలో సింగరేణి యాజమాన్యం నిర్మిస్తున్న నీటిశుద్ధి ఫిల్టర్‌బెడ్ పనులు నత్తనడకన సాగుతున్నాయని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. రూ. 20కోట్ల వ్యయంతో యాజమాన్యం నిర్మించే రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్‌బెడ్ నిర్మాణ స్థలాన్ని బుధవారం పరిశీలించారు. గత వేసవిలో తీవ్ర నీటి ఎద్దడిని కార్మికులు, నివాస ప్రాంతాలు ఎదుర్కొన్నాయని, నీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి రూపొందించిన ప్రణాళికలు నేటికి ప్రాథమిక దశలోనే ఉండడం శోచనీయమన్నారు. అధికారులు నీటిశుద్ధి ప్రాజెక్టు పనులను వేగంగా జరిగేలా కృషి చేయాలని కోరారు. ఇక్కడ టీబీజీకేఎస్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, దూట శేషగిరి, జనగామ మల్లేశ్, వాసర్ల జోసెఫ్, కొయ్యడ రమేశ్, భాస్కర్, కొండ్ర అంజయ్య ఉన్నారు.

### ఖనిలో అరుదైన ఆపరేషన్

ఫర్టిలైజర్‌సిటీ, మే 22: గోదావరిఖనిలోని రాహుల్ దవాఖానలో డాక్టర్ బింగి అనిల్‌కుమార్ అరుదైన ఆపరేషన్ చేశారు. కడుపులో నుంచి 15కిలోల కణితిని బయటకు తీశాడు. 45వ డివిజన్ ద్వారక నగర్‌కు చెందిన వేముల వనజ కడుపునొప్పితో బాధపడుతూ దవాఖానకు వెళ్లగా, డాక్టర్లు శస్త్ర చికిత్స చేసి కడుపులోంచి కణితిని సర్జరీ ద్వారా బయటకు తీశాడు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడారు. 50 ఏండ్లుగా వైద్యరంగంలో ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్స చేయడం ఇదే మొదటిసారి అన్నారు. కాగ వైద్యరంగంలో డాక్టర్‌గా, ఇటు మేయర్‌గా విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ డాక్టర్‌కు అభినందనలు తెలిపారు.

### విరాళం అందజేత

కమాన్‌పూర్, మే 22: మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, అంబలి కేంద్రం నిర్వహణ కోసం కమాన్‌పూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి బుధవారం తనవంతుగా రూ, 10 వేలు విరాళంగా అందజేశారు. ఛత్రపతి శివాజీ యువసేన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపెల్లి పెద్ద శ్రీనివాస్, అధ్యక్షుడు జంగపెల్లి సతీష్, సభ్యులు మోర ప్రశాంత్, చందు, బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### డంప్ యార్డు తొలగించాలి

మంథని రూరల్, మే22: మంథని మున్సిపల్ చెత్త డంప్ యార్డు కోసం రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పరిధిలో ఏర్పాటు చేసిన డంప్ యార్డును తొలగించాలని గ్రామస్తులు ఆర్డీవో కార్యాలయం ఏవో తూము రవీందర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఆర్ అండ్ కాలనీలో చెత్తను డంప్ చేస్తున్న ట్రాక్టర్ అడ్డగించి ప్రభుత్వానికి, మున్సిపల్ అధికారుల పనితీరుకు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, సల్పాల మల్లేశ్,రాజేందర్, కనవేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మంథని వాసికి మహా మయూర పురస్కారం



పురస్కారం అందుకుంటున్న మొయినొద్దీన్

మంథని, మే22: మంథనికి చెందిన అంతర్జాతీయ అవార్డు గ్రహీత ఎండీ ఖాజా మొయినుద్దీన్ మహా మయూర ప్రతిభా పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ మౌలాలిలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఏఎన్ఎస్ 24 టీవీ, త్రీడీ ఆర్ట్ లో ప్రపంచ ప్రఖ్యాతిగా గాంచిన సింగారపు శివరామ కృష్ణ– ఎస్ఎస్ఆర్‌కే అకాడమీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మహా మయూర ప్రతిభా పురస్కార కార్యక్రమంలో మొయినొద్దీన్‌కు అవార్డు అందజేశారు.

### విద్యార్థులకు అభినందన



విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్, మే 22: వెన్నంపల్లి చెందిన ఐదుగురు విద్యార్థులు ఇటీవల గోవాలో జరిగిన కరాటే పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను గ్రామస్తులు, అభినందించి సత్కరించారు. మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి పారితోషకం అందించారు. కార్యక్రమంలో నాయకులు కారుకూరి సత్యనారాయణ, కుర్మ మధుకర్, తిరుపతి, కంది ఆనంద్, జనార్దన్, శంకరయ్య, రాజయ్య, బుట్టి సదానందం, నాగరాజు, సతీశ్ పాల్గొన్నారు.

### బీసీల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్

పెద్దపల్లి టౌన్, మే 22 : బీసీలకు కల్పించిన హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని చెలుకల అనిల్‌యాదవ్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పై అంబేద్కర్ విగ్రహం ఎదుట జనసభ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. జనసభ ధర్నాలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా నాయకుడు చెలుకల అనిల్ యాదవ్ మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పెద్దపల్లి జిల్లా నాయకులు ఈదునూరి ప్రేమ్‌కుమార్, పెంచాల శ్రీకాంత్ పటేల్, వంగ శ్రీనుగౌడ్, ఆనంద్, రాజశేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

### ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

పెద్దపల్లి కమాన్, మే 22 : జిల్లాలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 16 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫస్టియర్ విద్యార్థులు 3196, సెకండియర్ విద్యార్థులు 2314 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

### సింగరేణి డైరెక్టర్ పాకు వినతి

గోదావరిఖని, మే 22: సింగరేణిలోని కాంట్రా క్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరు తూ తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ సింగరేణి డైరెక్టర్ పాకు బుధవారం వినితిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని 11 డివిజన్లలో ఆయా విభాగాల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు రూ. 21,223 నుంచి రూ. 46,923 వరకు చెల్లించాల్సి ఉండగా, అక్కడి వివిధ కంపెనీలు రూ. 12వేల నుంచి 21వేల లోపు మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా అదుకోవాలని డైరెక్టర్‌ను కోరారు.